
ఇటీవల నిర్మించిన జనరల్ కమ్యూనిటీ హాల్


హనుమాన్ ఆలయం

# దశ మార్చిన పల్లె ప్రగతి..

- మారిన కప్పన్‌పెల్లి రూపురేఖలు
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- ప్రభుత్వ నిధులు సద్వినియోగం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



కప్పన్‌పెల్లి ప్రాథమిక పాఠశాల

మామడ, అక్టోబర్ 16 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. భారీగా నిధులు మంజూరు చేయడంతో ప్రతి పైసాను ప్రజాప్రతినిధులు సద్వి నియోగం చేసుకుంటూ ప్రగతిపథంలో ముందు కెళ్తున్నారు. దిమ్మదుర్తి గ్రామానికి అను బంధంగా ఉన్న కప్పన్‌పెల్లిని ప్రభుత్వం 2018లో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. గ్రామంలో పల్లెప్రగతి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో గ్రామం రూపురేఖలు మారిపోయాయి.

**అభివృద్ధి పనులు..**

– గ్రామంలో రూ.10 లక్షలతో జనరల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం
– రూ.10 లక్షలతో హనుమాన్ ఆలయం నిర్మాణం
– రూ.7 లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ కొనుగోలు
– రూ.1.90 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం
– రూ.1.98లక్షలతో క్రీడా ప్రాంగణం
– రూ.12 లక్షలతో గ్రామంలో వైకుంఠధామం
– రూ.70 వేలతో ఆహ్లాదకరమైన ప్రకృతి వనం
– రూ.13 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
– రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం
–రూ.12లక్షలతో మన ఊరు–మన బడి ద్వారా పాఠశాల నూతన భవనం

### ప్రత్యేక పంచాయతీతోనే అభివృద్ధి..



గ్రామస్తులు, అధికారుల సహకారంతో పల్లె ప్రగతితో గ్రామం చాలా అభివృద్ధి జరిగింది. గ్రామంలో జనరల్ కమ్యూనిటీ హాల్, పల్లె ప్రకృతి వనం, డంప్ యార్డు, వైకుంఠధామం నిర్మాణం పూర్తయింది. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాం. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పైసను ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కేటాయిస్తున్నాం. ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాం. గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నాం..

**- సుంచు బాపులక్ష్మి,సర్పంచ్(కప్పన్‌పెల్లి)**

### అన్ని రంగాల్లో గ్రామం అభివృద్ధి..



కప్పన్‌పెల్లి గ్రామాన్ని 2018లో సర్కారు కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. దీంతో గ్రామస్తులంతా కలిసి సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రగతితో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నది. సర్కారు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యే క దృష్టి సారిస్తున్నది. గత పాలకులు గ్రామాలను పట్టించుకోలేదు.

**- సాయిరెడ్డి, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు(కప్పన్‌పెల్లి)**

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన చైర్మన్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ నుంచి బీ ఫామ్ అందుకున్న సందర్భంగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగదా పూల మొక్కను అందజేశారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఐకే రెడ్డి ఎమెల్యే కావడం ఖాయమని పేర్కొన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి తదితరులున్నారు.

## పీఏసీఎస్ ఉపాధ్యక్షుడిగా బర్మ గంగదాస్


ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బర్మగంగదాస్‌ను సన్మానిస్తున్న చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి

సోన్, అక్టోబర్ 16 : మంజులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉపాధ్యక్షుడిగా కడ్తాల్ డైరెక్టర్ బర్మ గంగదాస్ ఎన్నికైనట్లు చైర్మన్ అంపోలి కృష్ణప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం మంజులాపూర్ పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్ల అత్యవసర సమావేశం నిర్వహించి బర్మదాస్‌ను ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నామని పేర్కొన్నారు. ఇది వరకు వైస్ చైర్మన్‌గా కొనసాగిన వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన డైరెక్టర్ సాద విజయశేఖర్ రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తి కావడంతో పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఉపాధ్యక్ష పదవిని బర్మ గంగదాస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. ఆయనకు పీఏసీఎస్ చైర్మన్‌తో పాటు సంఘం సభ్యులు, బ్యాంకు సిబ్బంది కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. రమేశ్, లింగారెడ్డి, గంగారెడ్డి, తదితరులున్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ


మామడలో కారును తనిఖీ చేస్తున్న ఎస్ఐ రాజు

మామడ, అక్టోబర్ 16 : అన్ని గ్రామాల్లో స్థానిక పోలీసులు విస్తృతంగా వాహ నాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ నేప థ్యంలో సోమవారం మండల కేంద్రంలో పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై స్థానిక ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు.

## ఇద్దరికి ఐదేళ్ల జైలు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 16 : హత్యాయత్నం కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధించినట్లు కోర్టుల సమన్వయ అధికారి సక్రియా నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకా రం.. దిలావర్‌పూర్ గ్రామానికి చెంది న కుంటాల సుందర్ తన సొంత పని కోసం 21–7–2022న నిర్మల్‌కు వచ్చాడు. అక్కడ సోన్ మండలం గంజాల్‌కు చెందిన జోజేకర్ గజేందర్ అలియాస్ రామ్ (35), జోజేకర్ రాణి అలియాస్ నర్రా వనిత (28) మేము భార్యాభర్తలు వారం రోజులుగా మాకు పనిలేదు.. దిలావర్ పూర్‌లో పని ఇప్పించాలని సుందర్‌ను కోరారు. వారి మాటలు నమ్మి ఇంటికి తీసుకెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత తన భార్యతో చనువుగా మాట్లాడుతున్నావని అనుమానంతో అక్కడ ఉన్న ఖాళీ విస్కీ బాటిల్ తీసుకుని సుందర్ తలపై రామ్ కొట్టాడు. రాణి సుందర్ చేతులు పట్టుకొని చంపేయమని అంటూ ఇద్దరు కలిసి చంపేందుకు యత్నించారు. కత్తితో పలు చోట్ల పొడిచారు. బాధితుడు అరుపులు వేయడంతో చుట్టు పక్కల వాళ్లు రాగా వారు పారిపో యారు. బాధి తుడి మిత్రుడు చిన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ గంగాధర్ కేసు నమోదు చేశారు. అదనపు ప్రాసిక్యూటర్ వై రమణా రావు 13 మంది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావ డంతో అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి కే అజేశ్‌కుమార్ నిందితులైన జోజేకర్ గజేందర్, జోజేకర్ రాణికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం


పొట్టపెల్లి గ్రామంలో బూత్ కమిటీ సభ్యులతో నాయకులు

లక్ష్మణచాంద, అక్టోబర్ 16 : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ మండ ల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొట్టపెల్లి(కే) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ జిల్లా కన్వీనర్ అడ్వాల రమేశ్, గ్రామ సర్పంచ్ హైమావతి, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

### జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 16 : మహా అడెల్లి పోచమ్మ గంగానీళ్ల జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలయం వద్ద జరిగిన గంగానీళ్ల జాతర సమావేశంలో పాల్గొన్నారు. జాతర పోస్టర్‌ను విడుదల చేశారు. తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీ డీవో సరోజ, ఈవో రంగు రవికిషన్‌గౌడ్, ఎంపీవో తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

**PUBLICATION**

**BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT KARIMNAGAR**
**E.A.NO.19 OF 2023**
**IN**
**C.C.NO. 132 OF 2021**

Between:
**Nagelli Gattaiah**
...Decree Holder/Complainant
AND
**Sreeja Chit Funds (P) Ltd. and another**
**...J.Drs/Opposite Parties**

To
**1. Sreeja Chit Funds (P) Ltd, r/by its Manager Branch 2nd Floor. H.No.1-2-28/1/11A. beside Natraj Theatre. Nirmal Town and District.**
**2. The Chairman / Managing Director. Sreeja Chit Funds (P) Ltd. 2nd Floor, H.No.1-2-28/1/11A, beside Natraj Theatre, Nirmal Town and District**

Whereas the above named decree holder/complainant has filed above case against you and notices issued to you are returned as un-served. Take notice that the above case is posted on 02-11-2023 for your appearance and counter if any, you are hereby summoned to appear before the above said Court at 10:30 AM. either in person or through an advocate failing which the matter will be decided as per law.

//By Order of The Court//

Sd/- **NAGELLI KALYAN GOUD**
Advocate for the DHr/Complainant
Karimnagar Cell: 9985811364